03-09-2020 ఉదయము : మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనము

" మధురమైన పిల్లలూ - స్మృతి ద్వారా సతోప్రధానమవ్వడంతో పాటు, చదువు ద్వారా సంపాదన కూడా జమ చేసుకోవాలి. చదువుకునే సమయంలో బుద్ధి అటు - ఇటు పరుగెత్తరాదు "

ప్రశ్న :- డబల్ అహింసక, గుప్త యోధులైన మీకు ఏ విజయము నిశ్చితము? ఎందుకు?

జవాబు :- పిల్లలైన మీరు మాయ పై విజయము పొందేందుకు పురుషార్థముచేస్తున్నారు. మీ లక్ష్యము మేము రావణుని నుండి మా రాజ్యము తీసుకునే తీరుతాము,....... ఇందుకై డ్రామాలో యుక్తి కూడా రచింపబడింది. మీ విజయము నిశ్చితము. ఎందుకంటే మీ జతలో సాక్షాత్ పరమపిత పరమాత్మ ఉన్నారు. మీరు యోగబలముతో విజయము పొందుతారు. మన్మనాభవ మహామంత్రము ద్వారా మీకు రాజ్యము లభిస్తుంది. మీరు అర్ధకల్పము రాజ్యము చేస్తారు.



ధారణ కొరకు ముఖ్య సారము:

1. ఈ సమయంలో పూర్తి మరజీవాగా అవ్వాలి. చదువు బాగా చదువుకోవాలి. మీ చార్టు లేక రిజిస్టరును ఉంచాలి. స్మృతిలో ఉంటూ మీ కర్మాతీత స్థితిని తయారుచేసుకోవాలి.
2. అంతిమ వినాశ దృశ్యము చూచేందుకు ధైర్యశాలురుగా అవ్వాలి. నేను ఆత్మను అను అభ్యాసము ద్వారా దేహ భావము నశిస్తూ పోవాలి.

వరదానము :- "ఏ భయంకర సమస్యనైనా శీతలంగా చేసే సంపూర్ణ నిశ్చయబుద్ధి భవ "

ఎలాగైతే తండ్రిలో నిశ్చయముందో అలా స్వయంలో, డ్రామాలో కూడా సంపూర్ణ నిశ్చయముండాలి. ఒకవేళ స్వయంలో బలహీన సంకల్పాలు ఉత్పన్నమవుతే బలహీన సంస్కారము తయారవుతుంది. అందువలన వ్యర్థ సంకల్పాలనే బలహీన కీటాణువులను (జర్మ్స్) మీలో ప్రవేశించనీయరాదు. దానితో పాటు డ్రామాలో ఏ దృశ్యము చూచినా, ఆందోళన కలిగించే దృశ్యములో కూడా కళ్యాణము అనుభవమవ్వాలి, వాతావరణము కదిలించేదిగా ఉన్నా, సమస్య భయంకరమైనదిగా ఉన్నా సదా నిశ్చయబుద్ధితో విజయులుగా అయితే భయంకరమైన సమస్య కూడా శీతలంగా అవుతుంది.



స్లోగన్ :- " ఎవరికైతే తండ్రి మరియు సేవ పై ప్రేమ ఉంటుందో, వారికి స్వతహాగానే పరివారం ప్రేమ లభిస్తుంది. "

-: ఓంశాంతి :-